క్లుప్తంగా

వైభవంగా సీతారామ కల్యాణం



సీతారాముల కల్యాణం కోసం స్వామి, అమ్మవారికి అలంకరణ

కడప కల్చరల్ : కడప ఆకుల వీధిలోని రామాలయంలో సీతారాముల కల్యాణం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను కొలువుదీర్చారు. ఆపై సుందరంగా అలంకరించి వధూవరులుగా తీర్చిదిద్దారు. అర్చకులు పీడతల గోపాలకృష్ణ శర్మ స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అడుగడుగునా జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. కల్యాణం అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న శ్రీనాథ్‌రెడ్డి

కడప అగ్రికల్చర్ : నేటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రకృతి వ్యవసాయ మార్కెటింగ్ అధికారి శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రకృతి సిద్ధంగా పండించిన ఉత్పత్తుల ప్రదర్శన బుధవారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరి ఆరోగ్యం వారే కాపాడుకోవాలన్నారు. ఏవో మాట్లాడుతూ ప్రతినెలా 9వతేదీన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించి మిల్లెట్స్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలోఏపీఎం వెంకటేశ్, వీఏఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రీ గ్రాడ్యుయేషన్ డే



సమావేశంలో మాట్లాడుతున్న రాకేష్‌చంద్ర

కడప ఎడ్యుకేషన్ : ప్రతి విద్యార్థి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కడప నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర పిలుపునిచ్చారు. కడప ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం ప్రీ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాకేష్ చంద్ర మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విద్యతోపాటు సంస్కారం, క్రమశిక్షణ, క్రీడల్లో నైపుణ్యం ఉండాలన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ వివేకానందరెడ్డితో కలిసి చిన్నారులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సంధ్య, పీఈటీ జయచంద్ర, ఓబుల్‌రెడ్డి, భార్గవి, సరస్వతి, ఈశాంక్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : ఉమ్మడి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్‌ను నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సి.నాగేంద్ర, కోశాధికారిగా టి.ఆంజనేయులు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసులు, తదితర సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

కళాకారులను ఆదుకోండి



వీరేశలింగం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కడప ఎడ్యుకేషన్ : కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని జిల్లా అధికారులు మరిచిపోయారని జనం కోసం సేవా సాంస్కృతిక, క్రీడా విద్య అభివృద్ధి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు జేకే.లయన్ ఖాదర్‌బాషా అన్నారు. కందుకూరి చిత్రపటానికి పూలమాల వేసి బుధవారం ఆయన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో జిల్లా అధికారులు తెలుగు నాటకరంగ దినోత్సవం నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయల్ అబ్దుల్ కరీముల్లా, రఫీఖాన్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి పరిచారు.. వదిలేశారు





కూటమి ప్రభుత్వం అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత గాలికి వదిలేసింది. ఎన్నికలకు ముందు, తర్వాత వైఎస్సార్ కాలనీలో రోడ్లు వేయిస్తామని చెప్పి నేడు అసలు పట్టించుకోలేదు. ఎర్రమట్టి పరచి వదిలేయడంతో మురుగు నీరు నిలిచి రహదారి అధ్వానంగా తయారైంది. ఎప్పుడు రోడ్డు వేస్తారో! అంటూ స్థానికులు ఎదురు చూస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కడప

రాజకీయం పేరుతో చట్టాల దుర్వినియోగం

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : రాజకీయం పేరుతో చట్టాలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష నాయకులపై బీజేపీ దాడులకు దిగుతోందని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై చార్జీషీట్ దాఖలు చేయడాన్ని నిరసిస్తూ నగరంలోని పీఎఫ్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసు పూర్వాపరాల గురించి ఓసారి పరిశీలిస్తే, ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని స్పష్టమవుతోందన్నారు. నేషనల్ హెరాల్డ్ అనేది స్వాతంత్య్ర సమర యోధులు స్థాపించిన వార్తాపత్రిక అని, ఆ సంస్థ ఆర్థిక లావాదేవీల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని ఇప్పటికే పలు విచారణల్లో తేలిందన్నారు. భావ



పీఎఫ్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ప్రకటనపై మచ్చలేసే చర్య జరుగుతోందని, ప్రజలకు అర్థమయ్యేలా ఈ కుట్రలను వెలుగులోకి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీఖాన్, ఇర్ఫాన్ భాషా, అశోక్‌కుమార్‌రెడ్డి, విజయ్‌కుమార్ మూరతోటి తదితరులు పాల్గొన్నారు.

సమకాలీన ప్రపంచానికి ఈ–వేస్ట్ పెద్ద సవాల్

కడప ఎడ్యుకేషన్ : ఈ–వేస్ట్ అనేది సమకాలీన ప్రపంచానికి పెద్ద సవాల్‌గా మారిందని, దీని వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రతిఒక్కరూ చొరవ చూపాలని పభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్ సూచించారు. కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో 'స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ అంధ్ర, ఈ–వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ వేస్ట్ మెనేజ్‌మెంట్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అధ్యాపకులు బయ్య



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రవీంద్రనాథ్

పురెడ్డి మాట్లాడుతూ ఈ–వేస్ట్ వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేశ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అంకాల నాగరాజు, రమేశ్ యాదవ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే వ్యవసాయంపై అవగాహన

కడప అగ్రికల్చర్ : విద్యార్థి దశ నుంచే వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. రూరల్ అవేర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ పోగ్రాంలో భాగంగా తాటిగొట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యవసాయ ప్రాధాన్యంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు పంటల రకాలు, సాగు విధానాలు, సేంద్రీయ వ్యవసాయం, నీటి సంరక్షణ అంశాలను వివిధ చార్టులు, చిత్రాలతో చూపి విద్యార్థులకు వివరించారు. అనంతరం



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

ఆటలు, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్క్‌ను అభివృద్ధి చేసుకోవాలి

కడప ఎడ్యుకేషన్ : నేటి పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా అధ్యాపకులందరూ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపల్ గురవిరెడ్డి తెలిపారు. ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ స్పోకెన్ ఇంగ్లిష్ ఫర్ టీచింగ్ స్టాఫ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. డాక్టర్ పి.గురివిరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ విషయ పరిజ్ఞానం మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సివి.కృష్ణవేణి, డాక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపల్ గురవిరెడ్డి

కె.నాగమునిరెడ్డి, డాక్టర్ బి.కేశవరెడ్డి, జీపీ.ఆశాలత, డాక్టర్ కెవి.రమణ, జి.అజ్మతుల్లా పాల్గొన్నారు.

దళితుల భూ సమస్యలపై పోరాటం

కడప సెవెన్ రోడ్స్ : దళితుల భూ సమస్యలపై పోరాటం చేస్తామని దళిత భూ సాధన పోరాట సమితి అధ్యక్షుడు పి.ఓబుళపతి తెలిపారు. కడపలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 20న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు సమస్యలపై చర్చించి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఎస్.రాజు, నిధి వెదురూరుబాబు, కొట్టం సుబ్బారావు, పచ్చారం




మాట్లాడుతున్న పి.ఓబుళపతి

బాలు, చిన్నగాండ్ల వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

కమలాపురం : వంటింట్లో మహిళలు జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించాలని, ఎల్‌పీజీ గ్యాస్ ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణం 101కు డయల్ చేయాలని ఇన్‌చార్జి ఎస్‌ఎఫ్‌ఓ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి జరుగుతున్న అగ్ని ప్రమాద వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం పట్టణ పరిధిలోని రెడ్డీస్ కాలనీలో మహిళలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వంటింట్లో లేదా ఎక్కడైనా అకస్మాత్తుగా మంటలు వ్యాపించగా తక్షణం 101కు డయల్ చేయాలన్నారు. తర్వాత ఇంటికి ఉన్న తలుపులు, వాకిళ్లు తెరిస్తే లీకైన గ్యాస్ బయటకు వెళ్తుందన్నారు. మహిళలు తమ వంట ముగియగానే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలన్నారు. ఒక వేళ ఇండ్లకు తాళం వేసి ఇతర ఊర్లకు వెళ్లినపుడు రెగ్యులేటర్‌ను పూర్తిగా సిలిండర్ నుంచి తీసి వేయాలన్నారు. అలాగే అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు లైట్లు ఆన్ లేదా ఆఫ్ చేయరాదన్నారు. గ్యాస్ గాలి కంటే బరువుగా ఉంటుంది కనుక అది కిందికే వెళుతుందని, అందు కోసం సిలిండర్ ఉంచే ప్రాంతంలో కింది భాగంలో ఒక చిన్న



అగ్ని ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో చేసి చూపిస్తున్న జనార్ధన్‌రెడ్డి, ఫైర్ సిబ్బంది

కిటికి ఉంచాలని, లీకైన గ్యాస్ ఈ కిటికీ గుండా బయటకు పోతుందన్నారు. ఈవిధంగా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు. అనంతరం వంటిట్లో జరిగిన అగ్ని, ఎలక్ట్రిక్ ప్రమాదాలను ఎలా ఆర్పాలి, వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలను ప్రత్యక్షంగా డెమో చేసి చూపించారు. మహిళలు ఉత్సాహ ంగా పాల్గొని వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ కాలనీ వాసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

26న బంగ్లేషా ఉరుసు

కడప కల్చరల్ : కడప నగర శివారులోని గండి వాటర్ వర్క్స్ వద్ద గల బంగ్లేషా వలి దర్గా షరీఫ్ ఉరుసు ఈ నెల 26న నిర్వహించనున్నట్లు ఆస్థాన్ ఎ మగ్దూమ్ ఇలాహి పెద్ద దర్గా పీఠాధిపతి సయ్యద్‌షా ఆరీఫుల్లా హుస్సేనీ సాహెబ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజున సాయంత్రం 4.30 గంటలకు పీఠాధిపతి ఇంటి నుంచి ఊరేగింపుగా గంధ్వం దర్గా వద్దకు చేర్చనున్నట్లు తెలిపారు. అనంతరం గురువుల మజార్లపై గంధాన్ని సమర్పించి ఫాతేహ ఇస్తామన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ, రాత్రి 9 గంటలకు ఖవ్వాలి కచ్చేరి ఉంటాయని ఆయన తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అగ్ని ప్రమాదాల నివారణకు సూచనలిస్తున్న సిబ్బంది

కడప కోటిరెడ్డి సర్కిల్ : ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహాయ అగ్నిమాపక శాఖ అధికారి పి.బసివిరెడ్డి తెలిపారు. కడప శివారున గల కొప్పర్తి పారిశ్రామికవాడలోని ట్రయోవిజన్ పరిశ్రమలో సిబ్బందికి అగ్ని ప్రమాదాలు ఎలా ఎదుర్కోవాలో బుధవారం అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బసివిరెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు పరిశ్రమలో అమర్చిన అగ్నిమాపక సాధనాలను ఏ విధంగా ఉపయోగించాలో అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, నవీన్, ధాత్రి, పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

హైస్కూల్ గుర్తింపు రద్దు

కడప ఎడ్యుకేషన్ : వైఎస్సార్‌జిల్లా కమలాపురంలోని వివేకానంద ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ గుర్తింపును పాఠశాల విద్య ఆర్‌జేడీ కాగిత శ్యాముల్ రద్దు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. వివేకానంద ఇంగీష్ మీడియం హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల తల్లితండ్రులు ప్రస్తుతం ఇతర పాఠశాలల్లో చేర్పించుకోవాలని తెలిపారు. నూతనంగా ఏ విద్యార్థిని కూడా ఆ పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవద్దని డీఈఓ తెలిపారు.

సేవలు వినియోగించుకోవాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : బీఎస్‌ఎన్‌ఎల్ సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని బీఎస్‌ఎన్‌ఎల్ జనరల్ మేనేజర్ ముజీబ్‌పాషా పేర్కొన్నారు. కడప, ప్రొద్దుటూరు, రాయచోటి ప్రాంతాలలో కస్టమర్ సర్వీస్ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సేవే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌ఎన్‌ఎల్ ఏజీఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ కడప కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. నగరంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులు ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా.. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో జాప్యం తప్పడం లేదన్నారు.

జీఓ నంబర్ 77ను రద్దు చేయాలి

కమలాపురం : పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీఓ నెంబర్ 77ను ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలని పీఆర్‌ఎస్ వైఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్, జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్ర డిమాండ్ చేశారు. బుధవారం జీఓ నెంబర్ 77ను రద్దు చేయాలని డీటీ అహల్యకు వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీఓ నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా తమ ప్రభుత్వం వస్తే జీఓ నెంబర్ 77ను రద్దు చేస్తామని లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారన్నారు. అలాగే పీజీ కోర్సులు చేసే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇతర స్కాలర్‌షిప్స్ మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని వారు తెలిపారు.

ఆశాలకు వేతనాలు చెల్లించాలని వినతి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : జిల్లాలోని ఆశా కార్యకర్తలకు మార్చి నెల వేతనం రూ.7200 తక్షణమే చెల్లించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షురాలు యు.మరియమ్మ కోరారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా అధికారి డాక్టర్.నాగరాజులను బుధవారం వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకు వెంటనే జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు సెలవులు మంజూరు చేయాలని డైరెక్టర్‌ను కోరగా సెలవు ఇవ్వడం లేదా అని డీఎంహెచ్‌ఓను ఆయన ప్రశ్నించారు. ప్రతి ఆదివారం సెలవు ఉందని, నెలలో మొదటి మంగళవారం ఆశా డే తర్వాత వచ్చే మూడు మంగళవారాలు సెలవు



రాష్ట్ర డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

లిచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు స్పందిస్తూ వేతనాలు రెండు రోజుల్లో వస్తాయని, లెప్రసీ మొత్తం త్వరలో రిలీజ్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.శాంతమ్మ, జిల్లా కోశాధికారి సి.అమ్ములు పాల్గొన్నారు.

రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలి

కడప సెవెన్ రోడ్స్ : రెవెన్యూ సహాయకులకు వేతనాలు పెంచాలని వీఆర్‌ఏ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు మనోహర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర వెంకటపతి డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం వారు జాయింట్ కలెక్టర్ ఆదితిసింగ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడిచినా వీఆర్‌ఏల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్‌ఏలకు పేస్కేల్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటోందని, ఏపీలోనూ అదే తరహాలో పేస్కేల్ అమలు చేయాలని కోరినా ఎవరూ స్పందించడం లేదన్నారు. వీఆర్‌ఏలకు వయోభారం పెరుగుతున్నా.. పదోన్నతులు



జేసీ ఆదితిసింగ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

రావడం లేదన్నారు. అటెండర్ నైట్ వాచ్‌మెన్ ప్రమోషన్ల శాతాన్ని 70 శాతానికి పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దుచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రమణ, శివ, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

కడప కోటిరెడ్డి సర్కిల్ : బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని కడప అర్బన్ సీడీపీఓ శోభారాణి తెలిపారు. కడప రవీంద్ర నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, కార్బోహైడ్రేట్లు ఉంటే ఆహారం తీసుకోవాలని సూచించారు. కౌమార దశలో బాలికలు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంపై దృష్టి సారించాలన్నారు. బాలింతలు, కిశోర బాలికలు ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, డ్రై ఫ్రూట్స్, చిక్కీలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఏ సృజని,



పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ శోభారాణి

అంగన్‌వాడీ కార్యకర్తలు స్నేహలత, సుజాత, రమాదేవి, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

కడప ఎడ్యుకేషన్ : క్రమశిక్షణతో విద్యార్థులు తమ ఉజ్వల భవిషత్తుకు బాటలు వేసుకోవాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సీఐ ఈదురుబాషా సూచించారు. కడప నగరంలోని అక్షయ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో అత్యున్నతస్థాయికి ఎదిగేలా భవిషత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. బాగా చదువుకొని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సూచించారు. అనంతరం పోక్సో యాక్ట్, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ 100, రహదారి భద్రత,



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఈదురుబాషా

సోషల్ మీడియా, సైబర్ నేరాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వడదెబ్బ మృతుల కుటుంబాలను అదుకోవాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : వడదెబ్బ మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ తరహాలో రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరి కేసీ.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. కడప హోచిమన్ భవన్‌లో విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు, వడ గాలులు విజృంభిస్తున్న నేపథ్యంలో పగటి పూట 40 డిగ్రీల కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎండలో ఎక్కువ సమయం పనులు చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి



మాట్లాడుతున్న కేసీ.బాదుల్లా

నగరాల వరకూ అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని, చలి వేంద్రాలు, మజ్జిగ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. కలెక్టర్ సమక్షంలో ప్రణాళిక రూపొందించి అమలు చేసేందుకు ముందుకు రావాలన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమిస్తాం

కడప సెవెన్ రోడ్స్ : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయబంర్స్‌మెంట్ చెల్లింపులకు నిధులు విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య అన్నారు. నగరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యను పేదల ముగింటకు తీసుకెళ్లిన ఘనత దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలకే దక్కుతుందన్నారు. పేద విద్యార్థులకు సాంకేతిక విద్య అందించాలనే లక్ష్యంతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి దేశంలోనే తొలిసారిగా రీయంబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చారన్నారు. దీంతో ఉమ్మడి రాష్ట్రంలో లక్షలాది పేద విద్యార్థులు మెడిసిన్, ఇంజినీరింగ్ విద్య అభ్యసించడంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందారని తెలిపారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యా దీవెన, వసతి దీవెన పథకాన్ని అమలుచేసి సకాలంలో విద్యార్థుల తల్లుల ఖతాలకు నిధులు జమ చేశారన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం నుంచి దిగిపోయే సమయానికి రూ.6 వేల



మాట్లాడుతున్న దేవిరెడ్డి ఆదిత్య

కోట్ల మిగులు బడ్జెట్ ఇచ్చి వెళ్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం రూ.7800 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలుంటే.. రూ.700 కోట్లు విదిల్చి చేతులు దులుపుకొన్నారని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే పీజీ విద్యార్థులకు సైతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామంటూ యువగళంలో నారా లోకేష్ హామీ ఇచ్చి ఇప్పుడు తుంగలో తొక్కడం దారుణమన్నారు. ఈ సమావేశంలో యువజన విభాగం జిల్లా కార్యదర్శి సురేంద్ర పాల్గొన్నారు.

కందుల శివానందరెడ్డి సేవలు చిరస్మరణీయం

కడప ఎడ్యుకేషన్ : మాజీ ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా కందుల శివానందరెడ్డి అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కందుల విద్యాసంస్థల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ అన్నారు. కందుల శివానందరెడ్డి జయంతిని స్థానిక కేఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల శివానందరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ శివానందరెడ్డి కందుల విద్యాసంస్థలను ఏర్పాటు చేసి చక్కటి వసతులతో అభివృద్ధి చేశారన్నారు. ఆయన కుమారులు తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ విద్యా సంస్థలను ఉత్తమ మార్గంలో నడిపిస్తున్నారన్నారు. అనంతరం క్రికెట్ నెట్, త్రీడీ రోబో ప్రింటింగ్ ల్యాబ్ ప్రారంభించారు. సోలార్ ప్లాంట్



కందుల శివానందరెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబీకులు

కు శంకుస్థాపన చేసి కేజీ సెట్ టూకే 25 లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర ఓబులరెడ్డి, వైస్ చైర్మన్ మదన్ మోహన్‌రెడ్డి, కేఎల్‌ఎం ప్రిన్సిపల్ రత్నమ్మ, నాగమణి, టి.నాగేశ్వర ప్రసాద్, డాక్టర్ వీఎస్‌ఎస్.మూర్తి, తదితరులు పాల్గొన్నారు.